భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
సివిల్అప్పీలు సంఖ్య:458/2010

శంకరరెడ్డి అప్పీలుదారు(లు)

వర్సెస్

ఆంధ్ర బ్యాంక్ ప్రతివాది(లు)

ఉత్తర్వు

1. ఉన్నత న్యాయస్థానము ,ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారుతేది. 06-04-2006 నాడు సి.ఆర్.పి. కేసు సంఖ్య: 268/2006లో ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకముగా ఈ అప్పీలును దాఖలు చేసిరి.

2. ఓఎస్.నెంబర్.94/1998లో గల 2వ ప్రతివాది మా ఎదుట అప్పీలుదారుడుగా ఉన్నాడు. ప్రధాన ఋణగ్రస్తుడు ప్రతివాది – ఆంధ్ర బ్యాంకు నుండి తీసికొనిన ఋణమునకు అప్పీలుదారుడు హామీదారునిగా ఉన్నందున అప్పీలుదారునికి వ్యతిరేకముగా డిక్రీ ఇవ్వబడినది. ఇది మిశ్రమ డిక్రీ కాబట్టి కుదువ పెట్టిన ఆస్తిని అమ్మివేసి , డిక్రీని అమలు చేయవచ్చును. లేదా ప్రధాన ఋణగ్రస్తునికి వ్యతిరేకముగా గానీ ,హామీదారునిగాఉన్న వ్యక్తికి వ్యతిరేకముగా గాని , డిక్రీని అమలు చేయవచ్చును. డిక్రీ పొందినవారు (ఆంధ్ర బ్యాంకు) చివరి పద్ధతిని ఎంచుకొనెను. అప్పీలుదారుడు/ప్రతివాది , ఎగ్జిక్యూషన్ పిటిషన్ సంఖ్య. 115/2003 రీత్యా తనకు వ్యతిరేకముగా అమలు జరుపు వ్యవహారమును ప్రశ్నించెను. మరియు ఉన్నత న్యాయస్థానములో సి.ఆర్.పి. దాఖలు చేసినప్పటికీ , ఎగ్జిక్యూటివ్ కోర్టు వారిచ్చిన ఉత్తర్వు సరియైనదేనని ఒప్పుకొనుచూ , అట్టి సి.ఆర్.పి.ని కొట్టివేసిరి , మరియు ఎగ్జిక్యూటివ్ కోర్టు వారి ఉత్తర్వులో సివిల్ ప్రొసీజర్ కోడ్ , 1908 ,లోని విభాగము 51 ననుసరించి,అప్పీలుదారుడు/ప్రతివాదికి వ్యతిరేకముగా అరెస్టు వారంటును మంజూరు చేయాలని ఆదేశించెను.

3. అట్టి ఉత్తర్వుదాడి చేయుటచే , ఈ అప్పీలు దాఖలు చేయబడినది , కక్షిదారుల తరపు విజ్ఞులైన న్యాయవాదుల వాదనలు విన్నాము. సవాలు చేయబడిన ఉన్నత న్యాయస్థానము వారి తీర్పును చదివి , పరిశీలించితిమి.

4. అప్పీలుదారుడు/ప్రతివాదికివ్యతిరేకముగా ఇవ్వబడిన డిక్రీ మిశ్రమ డిక్రీ దాని ప్రకారము డిక్రీ పొందినవ్యక్తి కుదవపెట్టిన ఆస్తికి వ్యతిరేకముగా ముందుకు వెళ్ళవచ్చును. లేదా ప్రధాన ఋణగ్రస్తునికి వ్యతిరేకముగా గానీ ,హామీదారునిగావున్న వ్యక్తికి వ్యతిరేకముగా గానీ , డిక్రీని అమలు చేయవచ్చును. వీటిలో ఏదోఒక పద్ధతిని డిక్రీ పొందిన వ్యక్తి ఎంచుకొనవచ్చును. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ ఇండెక్స్ పోర్ట్ రిజిష్టర్డ్ కేసులోఈకోర్టువారు తీర్మాని ంచిన రీతిగా ,ఇది ఒక క్రమమైన చర్యగా అనుమతించబడినది. ఒకవేళ డిక్రీ అమలు చేయబడకపోతే , కోడ్ ఆఫ్ సివిల్ ప్రొసీజర్ ,1908లోని విభాగము 51 ప్రకారము అప్పీలుదారుడు/ 2వ ప్రతివాదికి వ్యతిరేకముగా అరెస్టు వారె ంటు మంజూరు చేసి, సివిల్ కారాగారములో ఖైదు చేయవలెనని ఆదేశములు ఇచ్చిరి.

5. ఉన్నత న్యాయస్థానము వారి ఎదుట డిక్రీకి స ంబంధించినకార్యాచరణక్రమబద్ధమేనదేనా అను విషయమును లేవనెత్తిరి. కానీ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( పైన పేర్కొన్న ) కేసులో ,ఈ కోర్టు వారిచ్చిన తీర్పును ఉన్నతన్యాయస్థానము అనుసరించుచూ, వారి వాదనను వ్యతిరేకించెను. విభాగము 51 ప్రకారము అరెస్టువారె ంటు ఇచ్చువిషయములో ఉన్నతన్యాయస్థానము వారు రికార్డులో గల రుజువులను పరిశీలించి ,అప్పీలుదారుడు– 2వ ప్రతివాది భూముల ఆస్తులు ఉన్నప్పటికీ డిక్రీ పైకమును కట్టుటకు నిరాకరి ంచుచున్నాడని, డిక్రీ పొ ందిన వ్యక్తి యొక్క వాదము వాస్తవమైనదనినిర్ణయించెను.

6. ఈ స ందర్భముగా ఎగ్జిక్యూటివ్ కోర్టులో ప్రతివాది యొక్క సాక్ష్యులిచ్చిన ప్రతికూలమైన రుజువులు మరియు అట్టిసాక్ష్యులు కోర్టువారి పిలుపు లేకపోయిననూ , అప్పీలుదారుని కోరికపై ఇచ్చిన మరికొన్ని వివరణలు మేము పరిశీలించితిమి.

7. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( పైన పేర్కొన్న ) కేసులో ఈ కోర్టువారిచ్చిన తీర్పు ప్రామాణికముగానూ,మరియు అప్పీలుదారుడు/ 2వ ప్రతివాదికి పైకమును చెల్లి ంచేతాహతు ఉన్నదని ఉన్నతన్యాయస్థానము వారు గ్రహించి , రికార్డు చేసిన ందుననూ,ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వును మేము తప్పు పట్టలేము. అప్పీలుదారుడే ప్రస్తుత కేసులో చేర్చబడిన ప్రధాన ఋణగ్రస్తుని పేరునుకోట్టివేయవలెనని కోరిన ందున, విషయము ప్రతికూలమైనది. ప్రస్తుత అప్పీలులో ప్రధాన ఋణగ్రస్తుని హాజరులేన ందున ఎలా ంటి ఉత్తర్వులు ఇచ్చుటకు మాకు వీలుకాదు.

అందువలనఅప్పీలుదారుడు – 2వ ప్రతివాదికి స         ంబంధించినంతవరకు ఉన్నతన్యాయస్థానము వారిచ్చిన ఉత్తర్వును రూఢి పర్చుచున్నాము.

8. పైన పేర్కొన్న కారణముల వలన, అప్పీలులో ఎలాంటి యోగ్యత మేము కనుగొనలేదు. కాబట్టి అప్పీలు కొట్టి వేయబడినది.

9. ఖర్చులు లేవు.

న్యాయమూర్తి

(రంజన్ గొగోయ్ )

న్యాయమూర్తి

(నవీన్ సిన్హా)

న్యూఢిల్లీ
అక్టోబర్ 26,2017.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు ఆమె యొక్క స్థానిక భాషలో / .అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది .